


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి :04 సంచిక : 341 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ శనివారం జులై 05 2025



## అల్లూరి వంటి గొప్ప యోధుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది

### -: రాజ్‌నాథ్ సింగ్

-అల్లూరి జయంతి వేడుకల్లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

-హనుమంతుడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టామని వెల్లడి

-పాకిస్థాన్‌కు, ప్రపంచానికి మన బలమేంటో తెలిసిందన్న కేంద్ర మంత్రి

-అల్లూరి పుట్టిన గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడి

2



## 50 ఏళ్లలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా?:

### -కాంగ్రెస్‌పై బండి సంజయ్ ఫైర్

-రాష్ట్ర కేబినెట్ లో బీసీలకు తగినన్ని మంత్రి పదవులు ఇవ్వలేదని విమర్శ

-ఆరు గ్యారెంటీల అమలులో విఫలమయ్యారని మండిపాటు

-ప్రజలు బీజేపీవైపు మొగ్గు చూపుతున్నారని వ్యాఖ్య



## తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నిలబెట్టుకుంటోంది

-మేం మద్దతిచ్చినా.. పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మోదీ ఆపేశారు: మల్లికార్జున ఖర్గే

-హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభ

2

## తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలి : జగన్ డిమాండ్



ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, తక్షణమే రాష్ట్రపతి పాలన

-ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని జగన్ ఆరోపణ

-గుంటూరు జిల్లా దళిత సర్పంచ్‌పై దాడిని ప్రస్తావించిన జగన్

-వైసీపీ శ్రేణులపై పథకం ప్రకారమే దాడులు జరుగుతున్నాయని వ్యాఖ్య

-సీఎం చంద్రబాబుకు పదవిలో కొనసాగే అర్హత లేదంటూ విమర్శ

విధించాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాజకీయ నాయకులకు, సాధారణ పౌరులకు రక్షణ కరువైందని, ఈ పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని కాపాడలేని ప్రభుత్వానికి అధికారంలో ఉండే అర్హత లేదని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు.
"ఏపీలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించింది. రెడ్‌బుక్, పొలిటికల్ గవర్నన్స్‌లతో ఆంధ్రప్రదేశ్ రక్తమోడుతోంది. వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలపై ఒక పథకం ప్రకారం తప్పుడు కేసులు పెడుతూ అరెస్టులు చేయిస్తున్నారు. అదీ వీలుకాకపోతే, తమవాళ్లని ప్రోత్సహించి మరీ దాడులు చేయిస్తున్నారు. గుంటూరు జిల్లా మన్నవ గ్రామ దళిత సర్పంచి నాగమల్లేశ్వరరావును పట్టపగలే కొట్టి చంపేప్రయత్నంచేశారు.

2

## రెవెన్యూ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు ప్రకటించిన మంత్రి అనగాని

-రూ.10 లక్షల లోపు విలువైన భూమికి వారసత్వ పత్రం కేవలం రూ.100కే జారీ

-వారసత్వ సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ ఆఫీసుకు వెళ్లకుండా సచివాలయాల్లోనే అందజేత

-ఆగస్టు 15న రాష్ట్రవ్యాప్తంగా క్యూఆర్ కోడ్‌తో కూడిన కొత్త పాసు పుస్తకాల పంపిణీ



### పది తర్వాత చదువు ఆపొద్దు...

## ప్రతి విద్యార్థి కాలేజీలో చేరాలి

-చదువు మానేసి ఎవరూ ఇంట్లో ఉండకూడదని మంత్రి లోకేశ్ ఆదేశం

-ప్రతి విద్యార్థి ఎక్కడ చేరారో ట్రాక్ చేయాలని అధికారులకు సూచన

-ఆగస్టు 7 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం ప్రారంభం

-యూడైస్ నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం

-ప్రత్యేక అవసరాల విద్యార్థులకు మార్కుల విధానంలో కీలక మార్పులు

పదో తరగతి పూర్తి చేసిన తర్వాత ఏ ఒక్క విద్యార్థి కూడా చదువు మానేయకుండా, ప్రతి ఒక్కరూ ఇంటర్మీడియట్ లేదా వృత్తి విద్యా కోర్సుల్లో తప్పనిసరిగా చేరేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఇంటర్మీడియట్ విద్యపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "పదో తరగతి పాసైన ప్రతి విద్యార్థి ఎక్కడ, ఏ కోర్సులో ప్రవేశం పొందారో కచ్చితంగా ట్రాక్ చేయాలి. ఇందుకోసం పాఠశాల విద్యాశాఖతో సమన్వయం చేసుకుని పక్కాగా వివరాలు నమోదు చేయాలి" అని స్పష్టం చేశారు



2

## ఇచ్చిన మాటను నిలబెట్టుకోండి:

### -బొత్స సత్యనారాయణ

-సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేయవద్దన్న బొత్స

-కేసులు, బెదిరింపులకు భయపడబోమని వ్యాఖ్య

-ప్రతిపక్షం గొంతు నొక్కాలని చూడటం సరికాదన్న బొత్స



2

### కేసీఆర్,మోదీలు

## చర్చకు రావాలి

### – సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సవాల్

-తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం

-వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం

-ఒక్క సీటు తగ్గినా పూర్తి బాధ్యత తనదేనని వెల్లడి

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, ఈ గణాంకాలపై చర్చకు ఎవరైనా రావొచ్చని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎవరైనా చర్చకు సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగాల సంఖ్యలో ఒక్కటి తగ్గినా తాను కాళ్ళు మొక్కి పదవి నుండి తప్పుకుంటానని అన్నారు.



2

# కేసీఆర్, మోదీలు చర్చకు రావాలి

లహైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'సామాజిక న్యాయ సమరభేరి' సభలో ఆయన మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో పార్టీ 100 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించి తిరిగి అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఒకవేళ ఒక్క స్థానం తగ్గినా దానికి తానే పూర్తి బాధ్యత వహిస్తానని ప్రకటించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కొద్దికాలమే ఉంటుందని విమర్శించిన వారి అంచనాలను తలకిందులు చేస్తూ, పార్టీ నాయకులంతా ఐక్యంగా ప్రజాపాలన అందిస్తున్నారని తెలిపారు. కార్యకర్తలకు అన్ని పదవులు దక్కేవరకు తాను విశ్రమించబోనని హామీ ఇచ్చారు.తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, 18 నెలల్లోనే రూ.1.04 లక్షల కోట్లు ఖర్చు చేసిందని రేవంత్ రెడ్డి వివరించారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నదని, కానీ తాము 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తు చేశారు.రైతు భరోసా విషయంలో ప్రభుత్వం విఫలమవుతుందని కొందరు ఆశించారని, కానీ వారి ఆశలు నెరవేరలేదని అన్నారు. తాము ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలోనే కులగణన, ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలను పూర్తి చేశామని చెప్పారు. మూడు రంగుల జెండాతో కల్వకుంట్ల గడీల పాలనను కూల్చివేసి, ప్రతి హృదయాన్ని స్పృశిస్తూ పాలన సాగిస్తున్నామని పేర్కొన్నారు.

## స్వర్గీయ వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా పేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు

అక్షర విజేత చిలకలూరిపేట

వంగవీటి మోహన రంగా 78వ జయంతి పురస్కరించుకొని చిలకలూరిపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో విశ్వనాధ్ థియేటర్ సెంటర్ నందు , అడ్డ రోడ్డు సెంటర్ నందు గల రంగా విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్ నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పోరాడిన అసమాన ప్రజా నాయకుడు వంగవీటి అని అన్నారు. సామాజిక న్యాయానికి నిలువెత్తు రూపం బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి వంగవీటి మోహన రంగా అని అన్నారు. రంగా చనిపోయి మూడు దశాబ్దాలు అయినప్పటికీ రాష్ట్ర నలుమూలల రంగా విగ్రహాలు ఇప్పటికీ ఏర్పడుతున్నాయి అంటే ఈ రాష్ట్ర ప్రజల గుండెల్లో ఏ విధంగా గూడు కట్టుకొని ఉన్నాడో అర్థమవుతుందని అన్నారు. ప్రజా సమస్యల పోరాటానికై తన



ప్రాణాలను అర్పించిన గొప్ప ప్రజానాయకుడు రంగా మన మధ్య లేకపోయినా వారి ఆశయాలకు అనుగుణంగా జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ బడుగు బలహీన వర్గాల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని అన్నారు. రంగా ఆశయాలను కొనసాగిస్తూ జనసేన పార్టీ చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు మండలనేని చరణ్ తేజ, కాపు నాయకులు ఉయ్యూరు నరసింహారావు, షేక్ సుభాని, షేక్ మునీర్ హసన్, పటాన్ ఖాదర్బాషా, లీలా కిషోర్, మేకల రామారావు, దడదాసుల శరత్, కుంచనపల్లి సాంబశివరావు, గంగయ్య, సాంబ, వెంకట్, కరిముల్లా,వెంకటస్వామి, అయ్యప్ప స్వామి, విజయ శేఖర్ వీర మహిళలు ప్రసన్న లక్ష్మి, పరమేశ్వరి, శ్రావణి, సరళ, సుష్మ మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 50 ఏళ్లలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా?:

కాంగ్రెస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన సభపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ సభ పేరును 'సామాజిక అన్యాయ సమర భేరి'గా మార్చుకోవాలని ఎద్దేవా చేశారు. ఏ అర్హతతో కాంగ్రెస్ పార్టీ సమర భేరి నిర్వహిస్తోందని ఆయన నిలదీశారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, "50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్క బీసీ నేతకైనా ప్రధాని పదవి ఇచ్చిందా? కనీసం ఒక్క బీసీనైనా ముఖ్యమంత్రిని చేసిందా?" అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు కేబినెట్‌లో ఎన్ని మంత్రి పదవులు కేటాయించారని ఆయన నిలదీశారు. పొన్నం ప్రభాకర్‌కు మంత్రి పదవి ఇవ్వడంతో బీసీల గొంతు వినిపిస్తోందని, అలాంటప్పుడు మిగతా బీసీలకు ఎందుకు అవకాశమివ్వలేదని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలను కూడా అమలు చేయడంలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు.రాష్ట్రంలో యూరియా కొరత అంశంపై కూడా బండి సంజయ్ స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని, ఇది చూసి ఓర్వలేకే కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కొరత పేరుతో డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే ఈ తరహా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రం అడిగిన దానికంటే అదనంగా యూరియా సరఫరా చేసేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని, ఈ వాస్తవాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముందు ఉంచాలని ఆయన కోరారు.

## తన పోరాటంతో మన్యం వీరుడు ప్రజలహృదయాల్లో నిలిచారు : ప్రత్తిపాటి.






అక్షర విజేత చిలకలూరిపేట

పార్టీ శ్రేణులతో కలిసి అల్లూరికి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం నివాళులు అర్పించారు. తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి అల్లూరికి ఘన నివాళులు అర్పించిన ప్రత్తిపాటి.. ఆ వీరుడి ధైర్యసాహసాలను స్మరించుకున్నారు. మన్యం పులి అల్లూరి బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడి.. దేశం కోసం ప్రాణత్యాగం చేసి శాశ్వతంగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయాడని ప్రత్తిపాటి కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, తోట బ్రాహ్మస్వాములు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు

## రెవెన్యూ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు ప్రకటించిన మంత్రి అనగాని

రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోందని, పేద ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత సులభతరం చేయడమే లక్ష్యమని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన రెవెన్యూ శాఖ సమీక్ష అనంతరం అనగాని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రజలపై ఆర్థిక భారం తగ్గించే పలు సంస్కరణలను ప్రకటించారు. ఇకపై కేవలం రూ.100 నామమాత్రపు రుసుముతో వారసత్వ ధృవీకరణ పత్రం జారీ చేయనున్నట్లు వెల్లడించారు.

**పేదలకు భారీ ఊరట**

గ్రామాల్లో తరతరాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు వారసత్వ బదలాయింపులు సరిగ్గా జరగకపోవడమే ప్రధాన కారణమని మంత్రి అనగాని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు రూ.10 లక్షల లోపు మార్కెట్ విలువ ఉన్న భూములకు వారసత్వ ధృవీకరణ పత్రం (%ూబఎఎవంంఱశీఅ జవతీఊటఱఎఫ్వ%) కేవలం రూ.100కే అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రూ.10 లక్షలు దాటిన ఆస్తులకు ఈ రుసుము రూ.1000గా ఉంటుందన్నారు. ఈ ప్రక్రియ కోసం ప్రజలు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా గ్రామ సచివాలయాల స్థాయిలోనే పూర్తి చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని, ఇది పేదలకు ప్రభుత్వం ఇస్తున్న గొప్ప వరమని అభివర్ణించారు.

**ఆగస్టు 15న కొత్త పాసు పుస్తకాలు**

రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఆగస్టు 15వ తేదీన పండుగ వాతావరణంలో క్యూఆర్ కోడ్, మ్యాప్‌తో కూడిన నాణ్యమైన పట్టాదారు పాసు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే భూమికి సంబంధించిన పూర్తి వివరాలు, లొకేషన్, విస్తీర్ణం వంటివి వెంటనే తెలుసుకోవచ్చని వివరించారు. ఆధార్ నెంబర్ ఎంటర్ చేస్తే ఒక వ్యక్తికి రాష్ట్రంలో ఎక్కడెక్కడ భూములున్నాయో తెలిసేలా టెక్నాలజీని అనుసంధానం చేస్తున్నామన్నారు. పాసు పుస్తకం లేని కారణంగా బ్యాంకు రుణాలు ఆగవని, ఆన్‌లైన్‌లో వివరాలు చూసి బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తున్నాయని, దీనిపై అపోహలు వద్దని ఆయన స్పష్టం చేశారు.

**పేదలు, జర్నలిస్టులకు ఇళ్లపై ప్రత్యేక దృష్టి**

'హౌసింగ్ ఫర్ ఆల్' ప్రభుత్వ లక్ష్యమని, రెండేళ్లలో ప్రతి పేదవాడికి ఇంటి స్థలం, మూడేళ్లలో ఇల్లు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అనగాని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల స్థలం ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పేదలతో పాటు జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు తనతో పాటు గృహనిర్మాణ, పురపాలక శాఖ మంత్రులతో ఒక కమిటీని ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారని వెల్లడించారు. న్యాయపరమైన చిక్కులను అధిగమించి త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం కనుగొంటామని హామీ ఇచ్చారు.

**రీసర్వే, టెక్నాలజీ వినియోగం**

గత ప్రభుత్వ హయాంలో రీసర్వే పేరుతో జరిగిన అశాస్త్రీయ విధానాలకు స్వస్తి పలికి, పారదర్శకమైన రీతిలో రీసర్వే చేపడుతున్నామని మంత్రి తెలిపారు. బ్లాక్ సిస్టమ్ విధానంలో, డ్రోన్లు, జియో-కోఆర్డినేట్స్ వంటి ఆధునిక టెక్నాలజీని వాడుతూ భూ యజమాని సమక్షంలోనే సర్వే చేస్తున్నట్లు వివరించారు. డిసెంబర్ 2027 నాటికి రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, అటవీ, జలవనరుల భూములను వేర్వేరు రంగులతో మ్యాపింగ్ చేస్తున్నామని, ఇది దేశంలోనే ఆదర్శవంతమైన విధానమని అన్నారు.

**అవినీతిపై ఉక్కుపాదం, పరిపాలనలో మార్పులు**

రెవెన్యూ శాఖలో అవినీతిని ఏమాత్రం సహించబోమని, అక్రమాలకు పాల్పడిన అధికారులపై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని మంత్రి హెచ్చరించారు. అక్రమ రిజిస్ట్రేషన్ల రద్దు కోసం ప్రజలు కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, కలెక్టర్ ఆదేశాలతో తహసీల్దార్ రద్దు చేసేలా అధికారం ఇచ్చే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామన్నారు. ఇకపై మంత్రుల పర్యటనల సమయంలో ప్రోటోకాల్ విధులకు సంబంధిత శాఖల అధికారులే హాజరవుతారని, తహసీల్దార్, ఆర్డీవోలు తమ కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేస్తున్నామని తెలిపారు. నాలా కన్వర్షన్ ఫీజును 4 శాతం ఫ్లాట్‌గా నిర్ణయించే ప్రతిపాదన తదుపరి క్యాబినెట్ సమావేశంలో ఆమోదం పొందే అవకాశం ఉందని, అలాగే ఫ్రీహోల్డ్ భూముల సమస్యలపై మంత్రుల బృందం అధ్యయనం చేసి అక్టోబర్ 2 నాటికి నివేదిక ఇస్తుందని మంత్రి అనగాని సత్య ప్రసాద్ వివరించారు.

## అల్లూరి వంటి గొప్ప యోధుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది: రాజ్‌నాథ్ సింగ్

హనుమంతుడి స్ఫూర్తితోనే పాకిస్థాన్‌పై 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతంగా పూర్తి చేశామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్‌తో పాటు యావత్ ప్రపంచానికి భారత్ బలమేంటో స్పష్టంగా చూపించామని ఆయన అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు.ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "మేము పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నాం తప్ప, అక్కడి సాధారణ పౌరులను కాదు" అని స్పష్టం చేశారు. అనంతరం అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు."భారతదేశం కోసం అల్లూరి వంటి గొప్ప వీరుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది. అడవి నుంచి విప్లవ జ్వాలను రగిలించి, గెరిల్లా యుద్ధ నైపుణ్యాలతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన ధీశాలి ఆయన" అని గుర్తుచేశారు. గిరిజనుల హక్కుల కోసం, వారి ఆత్మగౌరవం కోసం అల్లూరి వీరోచితంగా పోరాడారని అన్నారు."బానిసత్వంతో కాకుండా ఆత్మాభిమానంతో బతకాలని అల్లూరి జీవితం మనకు నేర్పుతుంది" అని పేర్కొన్నారు. ఆయన జన్మించిన గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని క్షత్రియ సేవా సమితి (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్), భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సంయుక్తంగా నిర్వహించాయి.

## "ఏపీలో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలి:

దీనికి సంబంధించిన వైరల్ అయిన వీడియో రాష్ట్రంలో మాఫియా, దుర్మార్గపు పాలనను తెలియజేస్తోంది.
నాగమల్లేశ్వర్రావు కుటుంబం మొదటినుంచి వైసీపీలో ఉండడం, ప్రజల్లో వారికి మంచి గుర్తింపు ఉండడం టీడీపీ వారికి కంటగింపుగా మారింది. పలుమార్లు బెదిరించినా, భయపెట్టినా వెనకడుగు వేయకపోవడంతో, రాజకీయంగా అక్కడ, ఆ ప్రాంతంలో వైసీపీ ప్రాబల్యాన్ని తట్టుకోలేక స్థానిక ఎమ్మెల్యే తన కార్యకర్తలను పురిగొల్పి ఈ దాడులు చేయించారు. ఆ వీడియోలు చూస్తే, జరిగిన దాడి ఎంత అన్యాయమో, ఎంత హేయమో కనిపిస్తుంది. చంద్రబాబు గారు స్వయంగా ప్రోత్సహిస్తూ, తన వాళ్లతో చేయిస్తున్న ఈ దారుణాలతో, వరుసగా జరుగుతున్న ఘటనల నేపథ్యంలో, రాష్ట్రంలో ఎవ్వరికీ రక్షణలేని పరిస్థితులు నెలకొన్నాయి. మాఫియా తరహాలో రాష్ట్రాన్ని నడుపుతున్న చంద్రబాబుకు అసలు పదవిలో ఉండే అర్హత ఉందా? రాజకీయ నాయకులకు, పౌరులకు రక్షణ లేని ఈ రాష్ట్రంలో, రాజ్యాంగాన్ని, చట్టాన్ని ఉల్లంఘిస్తూ, లా అండ్ ఆర్డర్ కాపాడలేని పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన ఎందుకు పెట్టకూడదని ప్రశ్నిస్తున్నాను" అంటూ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నిలబెట్టుకుంటోంది

ఆపరేషన్ సిందూర్‌కు రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపిందని, అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మధ్యలోనే నిలిపివేశారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. పాకిస్థాన్‌తో యుద్ధానికి తాము మద్దతు ఇచ్చామని ఆయన స్పష్టం చేశారు.హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన 'కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి' సభలో ఖర్గే ప్రసంగిస్తూ, ఇప్పటివరకు 42 దేశాల్లో పర్యటించిన ప్రధానమంత్రికి మంటల్లో కాలుతున్న మణిపూర్‌ను సందర్శించడానికి సమయం లేకపోవడం విచారకరమని అన్నారు. మణిపూర్ మన దేశంలో భాగం కాదా అని ప్రశ్నించిన ఆయన, అక్కడి ప్రజల బాధలను విన్న తర్వాతనే విదేశీ వ్యవహారాలపై దృష్టి సారించాలని మోదీకి సూచించారు.గతంలో అమెరికా బెదిరించినా ఇందిరా గాంధీ భయపడలేదని, కానీ ట్రంప్ ఫోన్ చేయగానే పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మోదీ ఆపేశారని ఖర్గే ఆరోపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రాణ త్యాగం చేశారని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ నుంచి ఒక్కరైనా దేశం కోసం ప్రాణాలను అర్పించారా అని ఆయన ప్రశ్నించారు. ప్రధాని మోదీ, అమిత్ షా అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారని విమర్శించారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషితోనే అధికారంలోకి వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమష్టిగా పనిచేసి బీఆర్ఎస్‌ను ఓడించారని ప్రశంసించారు. కేసీఆర్ తన పాలనలో రైతులను, మహిళలను, నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందని ఖర్గే తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ. 8,200 కోట్లు జమ చేయడం, పేదలకు సన్న బియ్యం వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. దేశంలోనే తొలిసారిగా కుల గణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని అన్నారు. గిగ్ వర్కర్ల హక్కుల కోసం చట్టం తీసుకువస్తున్నామని ఆయన వెల్లడించారు.

## పది తర్వాత చదువు ఆపొద్దు... ప్రతి విద్యార్థి కాలేజీలో చేరాలి:

. ఈ ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరంలో 5,00,965 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారని అధికారులు మంత్రికి వివరించారు. యూడైస్ (%ఖణ×ూజు%) నమోదు ప్రక్రియను మరింత సమర్థవంతంగా చేపట్టాలని మంత్రి సూచించారు.రాష్ట్రంలో నిరక్షరాస్యతను నిర్మూలించే లక్ష్యంతో ఆగస్టు 7వ తేదీ నుంచి 'అక్షర ఆంధ్ర' (ప్రాజెక్ట్ అఆ) కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు అధికారులు ఈ సమావేశంలో తెలిపారు.
అదేవిధంగా, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ప్రవేశాలు పొందేందుకు ఇబ్బందులు లేకుండా, వారికి భాషా సబ్జెక్టుల మార్కులను మిగిలిన సబ్జెక్టుల మార్కుల సగటుగా పరిగణించాలని మంత్రి లోకేశ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, సమగ్రశిక్ష ఎస్పీడీ బి. శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటను నిలబెట్టుకోండి:

ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను పూర్తిగా అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, వాగ్దానాలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ, తమను బెదిరింపులతో, కేసులతో భయపెట్టాలని చూసినా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ మోసపూరిత విధానాలను ప్రజల ముందుకు బలంగా తీసుకెళతామని ఆయన అన్నారు. ఎన్నికల ముందు గొప్పగా చెప్పిన సూపర్ సిక్స్ హామీలను ఇప్పుడు అమలు చేయకపోవడం ప్రజలను వంచించడమేనని ఆరోపించారు.
ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై దాడులు చేయించడం సరైన పద్ధతి కాదని బొత్స హితవు పలికారు. ఇటువంటి వైఖరిని ప్రభుత్వం మార్చుకోవాలని ఆయన సున్నితంగా హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం గొంతును నొక్కాలని చూడటం సరికాదని తెలిపారు.

# నియోజవర్గం సర్వతోముఖాభివృద్ధికి సమగ్ర విజన్ రూపొందించిన ప్రభుత్వ విప్ దివ్య..

అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి సమగ్ర విజన్ యాక్షన్ ప్లాన్ రూపొందించడం జరిగిందని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య చెప్పారు.భావితరాల అవసరాలకు అనుగుణంగా నిర్మాణాత్మక రూపురేఖలు కల్పించే లక్ష్యంతో సమగ్ర విజన్ మ్యాప్ ను రూపొందించడం జరిగిందని యాక్షన్ ప్లాన్ కు చిత్త శుద్దితో రానున్న రోజుల్లో కార్యరూపంలోకి తెచ్చి తుని నియోజకవర్గాన్ని అభివృద్ధి మార్గంలో పయనింప జేస్తానని ఆమె చెప్పారు.సమ్మిళతఅభివృద్ధి,పారదర్శక పాలనతో ప్రతి పౌరుడి జీవన నాణ్యతమెరుగుపడేలా అభివృద్ధి ప్రణాళికలను రచయించామని
యనమల దివ్య చెప్పారు.అభివృద్దికి మూలస్తంబమైన రహదారుల అభివృద్ధిపై ప్రత్యక ప్రణాళికలు అమలు చేస్తామని, ఇందులో భాగంగా ప్రజా రవాణా ను మెరుగు పర్చడం అందుకు అనుగుణంగా సమీప నగరాలతో రహదారులను అనుసంధానం చేస్తామన్నారు.రోడ్డు కనెక్టివిటీని మెరుగుదలకు గ్రామీణ రహదారులను అప్ గ్రేడ్ చేయడం శిథిలమైన రోడ్లను మరమ్మత్తుల
ప్రక్రియ నిరంతరం కొనసాగిస్తామన్నారు. పారిశు ధ్యం కు ప్రాధాన్యత ఇస్తూ డ్రైనేజ్ వ్యవస్థను ఆధునీకీకరణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామన్నారు.
విద్యా ప్రణాళికలు ఉన్నత విద్యను గ్రామీణ విద్యార్థుల ముగింటకు తీసుకుని రానున్నామని, తుని పిఠాపురం ఏరియా ఆసుపత్రులను అనుసంధానం చేస్తూ తుని పట్టణంలో నర్సింగ్ కాలేజ్ ఏర్పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ గదులు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు,ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సహాకాలు,రావికంపాడు హైస్కూల్ ను జూనియర్ కాలేజ్ గా అప్ గ్రేట్ చేస్తామని కొట్టాంలలో కొత్తగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఏర్పాటు వంటి ప్రధాన అంశాలు విజన్ యాక్షన్ ప్లాన్ లో పొందుపరిచామన్నారు
మౌళిక సదుపాయాలు అగ్రతాంబూలం నియోజకవర్గ ప్రధాన సమస్యలు పరిష్కారానికి ప్రతిపాదనలు రూపొందించామని, ఇందులో భాగంగా అన్నవరం రావికంపాడు రైల్వే గేట్లు దగ్గర ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం,కొండవారిపేట రైల్వే అండర్ పాసస్ విస్తరణ కోటనందూరు వద్ద తాండవ నదిపై వంతెన నిర్మాణం తుని మున్సిపాల్టీలో అండర్ డ్రైనేజ్,
తాండవ నదిపై రిటర్నింగ్ వాల్, పెరుమాళ్ళపురం డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు కు యాక్షన్ ప్లాన్ లో పొందుపర్చడం జరిగిందన్నారు.
అలాగే తొండంగి మండలంలో సముద్ర పరిశోధన సంస్థ, కోల్డ్ స్టోరేజ్ మరియు వ్యవసాయ ఉత్పత్తి దారుల సంస్థ ఏర్పాటు ను
సంకల్పించామని చెప్పిన యనమల దివ్య రైతుల అవసరాలకు అనుగుణంగా విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు
పంటల బీమా,వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించేలా చూస్తామన్నారు వ్యవసాయ



మార్కెటింగ్ కమిటీ
అప్ గ్రేట్ చేసి డిజిటల్ లావాదేవీలను నిర్ధారించడం జరుగుతుందన్నారు.
ఆరోగ్య సంరక్షణ తుని ఏరియా ఆసుపత్రి నుంచి అపార సంజీవనిగా తీర్చిదిద్దే భాగంగా వంద పడకల ఆసుపత్రి నుంచి150 పడకల ఆసుపత్రిగా
అప్ గ్రేట్ చేస్తామని తొండంగి,రావికంపాడు, కోటనందూరు , ఎన్ సూరవరం
తేట గుంట ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను సీహెచ్ సిలుగా అప్ గ్రేడ్
చేస్తామన్నారు కొట్టాం,కేవో మల్లవరం గ్రామాల్లో కొత్తగా పీహెచ్ సీ లు ఏర్పాటు చేస్తామన్నారు
మారుమూల ప్రాంతాలకు మొబైల్ హెల్త్ కేర్ క్లినిక్ లు ఉచిత రోగ నిర్ధారణ సేవలు ఉచిత మందులు పంపిణీ చేస్తామన్నారు.



# జంపెన లో శాకాంబరిగా దర్శనమిచ్చిన వాసవిమాత.

అక్షర విజేత మాడుగుల.
అషాడ మాసం పురస్కరించుకొని. మండలం లో జంపెన గ్రామంలో వెంచేసియున్న శ్రీ వాసవిమాత. అమ్మవారు శుక్రవారం సాకాంబరీగా భక్తులకు దర్శనమిచ్చారు ఆషాడమాసం లో దేవతలను కూరగాయలతొ అలంకరించి పూజలు అందించడం అనావాయితీగా. వస్తున్న ఆచారం. అయితే కింతలి గాదిరాయి. వాసవి క్లబ్. ల ఆధ్వర్యంలో జంపెన గ్రామంలో వెంచేసియున్న వాసవిమాత అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతొ అలక రించి పూజలందించారు. ఈ సందర్బంగా ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని లైఫ్ ఇన్సూరెన్స్ అల్ ఇండియా టాపర్ పాలకుర్తి సురేష్ కుమార్ (ఎల్ ఐ సి సురేష్) ఆలయ కమిటీ చైర్మన్ మేడిశెట్టి అర్జునరావు. అధ్యక్షులు కె గున్నయ్య శెట్టి. ఆర్యవైశ్య మండల కార్యదర్శి శ్రీనాధు కన్నయ్యశెట్టి. తదితరులు అమ్మవారిని దర్శించు కున్నారు.

# యూడైస్ ఎన్ రోల్ మెంట్ ను సమర్థవంతంగా చేపట్టాలి

**-పదో తరగతి తర్వాత ఇంటర్ లేదా ఓకేషనల్ కోర్సుల్లో విద్యార్థులు తప్పనిసరిగా ప్రవేశం పొందేలే చూడాలి**

**-ఆగష్టు 7 నుంచి అక్షర ఆంధ్ర కార్యక్రమం (ప్రాజెక్ట్ అఆ) ప్రారంభం-ఇంటర్ విద్యపై సమీక్షలో మంత్రి నారా లోకేష్**

అక్షర విజేత ఉండవల్లిః
ఇంటర్ విద్యలో యూడైస్(యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేష్) ఎన్ రోల్ మెంట్ ను సమర్థవంతంగా చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ విద్యపై ఉండవల్లి నివాసంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో 5,00,965 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారని ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ.. పదో తరగతి పూర్తైన విద్యార్థులు ఇంటర్ లేదా వృత్తి విద్యా కోర్సుల్లో తప్పనిసరిగా ప్రవేశం పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ విద్యార్థి ఇంట్లో ఉండటానికి వీల్లేదని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి ఎక్కడ ప్రవేశం పొందారో ట్రాక్ చేయాలని, పాఠశాల విద్యతోనూ సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో నిరక్షరాస్యులకు అక్షర ఆంధ్ర(ప్రాజెక్ట్ అఆ) కార్యక్రమం ఆగష్టు 7వ తేదీ నుంచి ప్రారంభించనన్నట్లు అధికారులు వివరించారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రతి ఏడాది ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలకు ఇబ్బందులు తలెత్తకుండా లాంగ్వేజ్ సబ్జెక్ట్ మార్కులను మిగతా సబ్జెక్టుల మార్కుల సగటుగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ వి.విజయరామరాజు, సమగ్రశిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

# యనమలను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా టిడిపి ప్రముఖులు...

అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం తేటగుంట టిడిపి కార్యాలయంలోతెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడిని కాకినాడ జిల్లా టీడీపీ ప్రముఖులు కలుస్తున్నారు.ఇవాళ రాజ్యసభ సభ్యుడు సానా సతీష్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, తోట నవీన్ ప్రభృతులు యనమలను మర్యాదపూర్వకంగా కలిశారు.తేటగుంట క్యాంప్ కార్యాలయానికి వచ్చిన టీడీపీ నేతలు పలు అంశాలపై




ముచ్చటించారు.కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలో సాధించిన విజయాలు,,సుపరిపాలనలో తొలి అడుగు ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించిన యనమల జిల్లాలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు .

# కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వీరభద్రకు ఆర్థిక సహాయం చేసిన వాడపాలెం విద్యార్థులు

అక్షర విజేత కొత్తపేట
డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట మండలం వాడపాలెం గ్రామానికి చెందిన అమలాపురం వీరభద్రం కిడ్నీ సమస్యతో హైదరాబాద్ లో చికిత్స పొందుతున్నారు. ఆయన చికిత్స నిమిత్తం 35 లక్షల రూపాయల వరకూ ఖర్చు అవుతుందని దాతలు



ఆదుకోవాలని కోరడంతో వాడపాలెం హైస్కూల్ విద్యార్థులు పన్నెండు వేల రూపాయలు సమకూర్చారు. అలాగే గ్రామ సర్పంచ్ త్సమా బాబు పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఈ సొమ్మును గ్రామ సర్పంచ్ త్సామా బాబు బండారు బులితాత చేతుల మీదుగా బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు.చిన్నారులు చేసిన మంచి పనికి పలువురు ప్రశంచించారు.అలాగే ఇంకా ఎవరైనా దాతలు సాయం చేసి వీరభద్రాన్ని కాపాడాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీతో రాష్ట్ర భవిష్యత్తు అంతా తుంగలో తొక్కారు....

**వైఎస్సార్సీపీ రీజనల్ కో ఆర్డి నేటర్ బొత్సా సత్యనా రాయణ....**



అక్షరవిజేత,భీమవరం:
కూటమి ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు చేస్తున్న అన్యాయాన్ని పూర్తిగా ప్రజల ముందుకుతెచ్చేందుకు వైఎ స్సార్ సీపీ పార్టీ పశ్చిమ గోదా వరి జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది కార్యక్రమంలో భాగంగావైసిపి రీజనల్ కో. ఆర్డినేటర్ బొత్సా సత్య నారాయణ ప్రధాన లక్ష్యం అని అన్నారు. శుక్రవారం మధ్యా హ్నం రెండవ పట్టణం ఆనంద ఇన్ పక్షన్ హాలు నందు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్య క్షులు జగన్మోహన్ రెడ్డి ఆదే శాల మేరకు ప్రతి ఒక్కరూ కార్యాచరణతలపెట్టి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రణాళికను తూచా తప్పకుండా పాటిం చాలి, కానీ అవి నిర్వర్తించ కుండా నిర్లక్ష్యం గా ఉంటే కూటమి ప్రభుత్వం చేస్తున్న పనులను నిలదీయాలి అని జగన్ మోహన రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం లో రాష్ట్ర భవిష్యత్తు అంధకారం లో ఉంది అన్నారు. ప్రజలకు ఆశ చూపి నేడు మోసం చేస్తు న్నారు. అన్నారు. నేడు పథకాల పేర్లను మార్చుకుని ప్రజల చేతుల్లో ప్లేట్లు పెట్టారు అన్నారు. కొట్టు సత్యనా రాయణ మాట్లాడుతూ పల్లె పల్లెలో వైఎస్సార్ పార్టీ బలో పేతం చేసేందుకు ప్రతి గ్రామం లోని కార్యకర్త బలపడాలని కూటమి ప్రభుత్వంపై



ప్రజల తరువున పోరాడాలని అన్నా రు. చంద్రబాబు నాయుడు తనయుడు లోకేష్ ను కల వాలి అంటే రూ. 40 లక్షలు అపాయింట్ మెంట్ అవుతుం ది అన్నారు. ఈ విధంగా ప్రజల ధనాన్ని దోచుకుంటున్న ప్రభుత్వం గతంలో ఎన్నడూ చేదలేదు అన్నారు. జిల్లా అధ్యక్షులు ముదునూరు ప్రసా దరాజు మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి అంటే కూటమి ప్రభుత్వం మెడలు వంచి వనులు చేయించు కోవాలి అన్నారు.రెడ్ బుక్ రాజ్యాంగతో వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాం తులకు గురు చేస్తున్నారు అన్నారు.బాబు చేస్తున్న అవినీతిని మండల,గ్రామ స్థాయిలో బాబు ఇచిన హామీలను నెరవేర్చ కుండా ప్రభుత్వం సంవత్సర కాలం గడిపింది అన్నారు. యువతకు 1 లక్ష ఉద్యోగం అన్నారు.యు వతకు 3 వేల ఆర్థిక భృతి హా మీనేటికి అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం కాల యాప న చేస్తుంది అన్నారు.కార్య క్రమానికి మాజీ ప్రభుత్వ విప్ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు అధ్యక్షత వహిం చారు.నరసాపురం పార్ల మెంటరీ నియోజకవర్గం పరి శీలకులు ముదునూరి ముర ళీకృష్ణ రాజు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్,గతకాలపు నర్సా పురం వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి గూడూరు ఉమ బాల, పాలకొల్లు నియోజకవర్గ సమన్వయకర్త గుడాల గోపి, చింతలపూడి సమన్వయకర్త





కె.విజయరాజు,కోడే యుగం ధర్, కోడే విజయలక్ష్మి పెంద్ర వీరన్న,పట్టణ అధ్యక్షులు గాదిరాజు రామరాజు, భీమ వరం మండల పార్టీ అధ్యక్షుడు జల్లా కొండయ్య,వీరవాసరం పార్టీ అధ్యక్షుడు చవాకుల సత్యనారాయణ, భీమవరం యువజన విభాగం అధ్యక్షులు చిగురుపాటి సందీప్ బడుగు అశోక్, భీమవరం మండల పరిషత్ అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహారాజు, నాయకులు పేరిచర్ల సత్యనారాయణ రాజు, ఎస్ రాజు మాజీ జెడ్పిటిసి మానుకొండ ప్రదీప్ ఏఎస్ రాజు తోట రామకృష్ణ, మేడిది జాన్సన్,గోడి షణ్ముఖ రావు, రాజాబాలమస్తానయ్య, పాలవెల్లి మంగ తదితరులతో పాటు వందలాది మంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవాలని వసంతమ్మ మనవి

అక్షరవిజేత, రామకుప్పం:
మహిళా అధ్యక్షురాలు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన ఇద్దరు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవాలని శుక్రవారం తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య ను కుప్పం నియోజకవర్గం కుప్పం రూరల్ మండల మహిళా అధ్యక్షురాలు వసంతమ్మ మనవి చేశారు. శు



క్రవారం ఆమె మండల పరిధిలోని నూలుకుంటూ గ్రామానికి చెందిన నాగప్ప కుటుంబ సభ్యులు, కొత్తపల్లి గ్రామానికి చెందిన శాంతమూర్తి కుటుంబ సభ్యులతో కలిసి విజయవాడలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధిష్టానానికి వర్ల రామయ్య ద్వారా వినతి పత్రాన్ని అందించారు. మూడు మాసాల క్రితం శాంతమూర్తి టెంకాయ చెట్టు పైనుండి పడి,,నాగప్ప విద్యుత్ శాఖ తో మృతి చెందారు వీరు తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకొని వంద రూపాయలు సభ్యత రుసుమును చెల్లించారు పార్టీ కార్యకర్తలను ఆదుకునేందుకు ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ స్కీం ఐదు లక్షల రూపాయలు డబ్బులను ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబాలకు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం మండల మహిళా నేతలు పాల్గొన్నారు

# గుండుగోలను గుంట గ్రామంలో కండిగులమ్మ ఆలయంలో భారీ దొంగతనం

అక్షర విజేత ద్వారకాతిరుమల
ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలానికి చెందిన గుండుగోలను గుంట గ్రామ పరిధిలోని శ్రీ కండిగులమ్మ పోతురాజు అమ్మవారి ఆలయంలో దొంగలు హల్చల్ చేశారు. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో గుడిపై గడ్డపారులతో కొట్టి ఆలయంలోకి ప్రవేశించి విలువైన ఆభరణాలను అపహరించారు.అలయ ధర్మకర్త చిలుకూరి ధర్మారావు వెల్లడించిన వివరాల ప్రకారం, దొంగలు ఆలయం నుండి సుమారు 20 గ్రాముల బంగారం, రెండు కేజీల వెండి కిరీటం, అమ్మవారి బంగారపు కళ్ళు, బంగారపు మంగళసూత్రం, ముక్కుపుడక, రెండు కేజీలన్నర వెండి కిరీటం, లక్ష రూపాయల నగదు మరియు అమ్మవారి అలంకరణ చీరలు బీరువాలో నుండి అపహరించారు.ఈ ఘటనపై ద్వారకాతిరుమల పోలీస్ బృందం కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించింది. ఆలయం పరిసరాలలో సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు కొనసాగుతోంది. భక్తులు, గ్రామస్థులు ఈ సంఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు



# విద్యుత్ సమస్యలతో బాధపడుతున్న మండపేట నియోజకవర్గ ప్రజలు

అక్షర విజేత మండపేట
డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం కపిలేశ్వరపురం మండలం వెదురుమూడి గ్రామంలో గల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద అధికారులు, వినియోగదారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తో ఎమ్ ఎల్ ఏ వేగుళ్ల జోగేశ్వరరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారులు పలు సమస్యలను అధికారులు, ఎమ్ ఎల్ ఏ వేగుళ్ల దృష్టికి తీసుకొచ్చారు. మండలంలో నలుగురు లైన్ మెన్ లు కొరత ఉందని విద్యుత్ అధికారులు ఎమ్ ఎల్ ఏ వేగుళ్ల కు విన్నవించారు. లైన్ మెన్ లు ను వెంటనే బర్తీ చేయాలని రివ్యూ సమావేశంలో పాల్గొన్న ఎస్ ఈ రాజేశ్వరికి వేగుళ్ల విజ్ఞప్తి చేశారు. అలాగే నూతనంగా టేకి గ్రామానికి విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు అయిందని వేగుళ్ల తెలిపారు. ఆదార్ లింక్ తప్పిదాలు వలన విద్యుత్ వాడకం యూనిట్ లు ఎక్కువ నమోదు అయ్యి కొందరికి తల్లికివందనం సొమ్ములు జమకావడం లేదని ఎంపీపీ మేడిశెట్టి సత్య వేణి దుర్గారావు



సమావేశం లో ప్రస్తావించారు. ఇటువంటి సమస్యలతో తమ కార్యాలయానికి వచ్చిన వారికి ఆధార్ లింక్ సరిచేస్తున్నాం అని ఏ ఈ సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రతీ మండల సర్వ సభ్య సమావేశానికి విద్యుత్ అధికారులు హాజరుఅయ్యేలా చర్యలు తీసుకుంటానని ఎంపీపీ సత్య వేణి కీ ఎస్ ఈ రాజేశ్వరి హామీ ఇచ్చారు. పీ ఎమ్ సోలార్ గర్ వేసుకోవడం వలన విద్యుత్ వినియోగ దారులు విద్యుత్ ఉత్పత్తి దారులు అవుతారని ఎమ్ ఎల్ ఏ వేగుళ్ల అన్నారు. కావున ప్రతీ ఒక్కరూ తమ ఇళ్ళకు రాయితీ పై ప్రభుత్వం సరఫరా చేసే సోలార్ పలకలు వేసుకోవాలని వినియోగదారులకు ఎమ్ ఎల్ ఏ వేగుళ్ల



విజ్ఞప్తి చేశారు. అనంతరం పిఎం సోలార్ గర్ పోస్టర్ ను ఆవిష్కరించారు. గ్రామాల విద్యుత్ సమస్యలు పై ఆయా గ్రామాల సర్పంచ్ లు అధికారులకు వినతి పత్రాలు అందచేశారు. ఈ సమావేశంలో మాజీ డి సి ఎమ్ ఎస్ చైర్మన్ రెడ్డి ప్రసాద్, ఎంపీపీ సత్య వేణి దుర్గారావు , వైస్ ఎంపీపీ గుణ్ణం భాను ప్రసాద్ , టీడీపీ శ్రేణులు పువ్వుల చిట్టి బాబు, పుత్సల శ్రీనివాస్, ఎన్.రాంజీ,డి ఈ రత్నాలరావు, ఏ డి శ్రీదర్, ఏ ఈ సత్య నారాయణ, అధిక సంఖ్యలో వినియోగదారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మోహన్ రంగ....

**-108 మంది పేదవారికి దుప్పట్లు, భోజనాలు అందించిన ఎమ్మెల్యే అంజిబాబు....**

అక్షరవిజేత,భీమవరం :
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మోహన్ రంగ అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం తహసిల్దార్ కార్యాలయ రోడ్డులోని వంగవీటి మోహన్ రంగ విగ్రహం వద్ద విఎంఆర్ కాపుమిత్ర యర్రంశెట్టి శివకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం మోహన్ రంగ 78వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మోహన్ రంగ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పేదవారికి నూతనవస్త్రాలు, భోజనాలు అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ అన్ని వర్గాల అభిమాన పాత్రుడిగా రంగ నిలిచారని, వారి త్యాగం మరువలేనిదని, వారి ఖ్యాతి



చెదరదన్నారు. నిస్సహాయులకు, నిర్భగ్యులకు అండదండలుగా ఉంటూ వారికి నేనున్నానని నిలబడి పోరాటం చేసి అసువులు బాసిన వ్యక్తి మోహన్ రంగ అని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. జనసేన పార్టీ నాయకులు బండి రమేష్ కుమార్, పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ మాట్లాడుతూ తుది శ్వాస వరకు, పేదల పక్షాన నిలబడి ఆఖరి రక్తపు బొట్టు వరకు పేదల అభ్యున్నతే ధ్యేయంగా జీవించిన వ్యక్తి మోహన్ రంగ అని అన్నారు. అనంతరం 108 మంది



పేదవారికి నూతనవస్త్రాలు, భోజనాలను అందించారు. వబిలిశెట్టి రామకృష్ణ, మోకా శ్రీనివాస్, వీరమల్లు శ్రీనివాస్, శ్రీనివాస్. బన్ను ప్రసాద్, జడ్డు శ్రీనివాస్, యర్రంశెట్టి శ్రీనివాస్, యర్రంశెట్టి బ్రహ్మాజీ, కె భాస్కరరావు, పాపోలు ఆంజనేయులు, నల్లం అన్నపూర్ణ ,వెంకట లక్ష్మి, మీనాక్షి వల్లి, సంతోష్, సాధనాల చిన్న, పోనకాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ కే ఆర్‌లో ముగిసిన ఎఫ్ డి పి....

అక్షరవిజేత,భీమవరం:
జూన్ 30 నుండి ఈరోజు వరకు భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో ఐదు రోజులు పాటు జరిగిన." సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ అల్ట్రా ఫైన్ గ్రైండ్ మెటీరియల్స్ అండ్ కాంపోజిట్స్" అనే అంశంపై ఐదు రోజులపాటు జరిగిన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం శుక్రవారం ముగిసింది. జేఎన్టీయూకే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మెకానికల్ విభాగం, జేఎన్టీయూకే, ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం సంయుక్తంగా నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి మెకానికల్ ఇంజనీరింగ్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ కే సురేష్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ బి హెచ్ వి ఎస్ రామకృష్ణంరాజు మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానంలో ఎప్పటికప్పుడు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పారిశ్రామిక ప్రగతిలో మిళితం చేసేలా చేయగలిగితేనే భవిష్యత్తు సాంకేతిక ప్రగతికి ఉపయోగపడుతుంది అని పేర్కొన్నారు. గ్రౌండ్ లేబుల్ లో కూడా సోలార్ ప్యానల్స్ ఉపయోగించే విధంగా ప్రయోగాలు జరగాల్సిన అవశ్యకత ఉందన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ కే సీతారామరాజు, జేఎన్టీయూకే ఎఫ్ డి పి కోఆర్డినేటర్ డాక్టర్ కలపాల ప్రసాద్, ఎస్ ఆర్ కే ఆర్ మెకానికల్ ఎఫ్ డి పి కోఆర్డినేటర్ డాక్టర్ కే సురేష్ బాబు, ఎఫ్ డి పి రిసోర్సెస్ పర్సన్ వెట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ వేణు రెడ్డి మాట్లాడుతూ ఎఫ్డిపీలో అధ్యయనం చేసిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందిస్తే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ఎస్ఆర్ కేరళ ఎఫ్ డి పి ఏర్పాటు చేసేందుకు జేఎన్టీయూకే ఐ క్యు ఏసి అండ్



సి బి డైరెక్టర్ డాక్టర్ కొల్లు రవీంద్ర, జేఎన్టీయూ ఎఫ్ డి పి కోఆర్డినేటర్ డాక్టర్ కలపాల ప్రసాదులు మరియు కాలేజ్ మేనేజ్మెంట్ అందించిన సహకారం వలన ఎక్కువ మంది అధ్యాపకులు ఎఫ్డిపిల్లో పాల్గొన్నారు అని డాక్టర్ సురేష్ బాబు పేర్కొన్నారు కార్యక్రమంలో సహాయ కోఆర్డినేటర్ గా శివరాం కొత్త డాక్టర్ కే తరుణ్ కుమార్ , బి దుర్గాప్రసాద్, స్వామి చిన్నమిల్లి తదితరులు వ్యవహరించారు వివిధ కళాశాల నుండి 70 మంది శిక్షణ పొందారు.

# శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి ఆశీస్సులు కరుణ కటాక్షలు ప్రజలందరిపై ఉండాలి....

**-మహా సుదర్శన హెూమం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు...**





అక్షరవిజేత,భీమవరం :
శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి ఆశీ స్సులు కరుణ కటాక్షలు ప్రజలందరిపై ఉండాలని మహా సుదర్శన హెూమం తలపెట్టడం శుభ పరిణామమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం మహా సుదర్శన హెూమాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని పూజ కార్యక్రమాలను నిర్వహించారు. భీమవరం నియోజక వర్గ ప్రజలంతా అందంగా సుఖః శాంతులతో రైతులు పడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఈ మహా సుదర్శన హెూమం తలపెట్టారని అన్నారు. 1500 మంది భక్తులు మహా సుదర్శన హెూమంలో పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్నారు. ఆల య ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్, ప్రధానార్చకులు మద్దిరాల మల్లిఖార్జునశర్మ, ఆలయ సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.



# అల్లూరి క్యాంస విగ్రహానికి రూ 10 లక్షలు అందిస్తా....





అక్షరవిజేత,భీమవరం :
నరసయ్య అగ్రహారం అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహానికి రూ 10 లక్షలు అందజేస్తానని నరసయ్య అగ్రహారం వాస్తవ్యులు గాదిరాజు సుబ్బరాజు హామీ ఇచ్చారు. విప్లవ వీరుడు అల్లూరు సీతారామరాజు 128వ జయంతి కార్యక్రమాన్ని నరసయ్య అగ్రహారం అల్లూరి విగ్రహం వద్ద శ్రీవిజ్ఞానవేదిక, అల్లూరి సీతారామరాజు యువజన సంఘాల జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. సుబ్బరాజు మాట్లాడుతూ అల్లూరి స్వాతంత్ర్య సమరయోధుడిగా గిరిజనుల హక్కుల కోసం చేసిన పోరాటం, త్యాగాలు ఇప్పటి యువతకు ఆదర్శంగా నిలవాలన్నారు. జిల్లా సమాఖ్య అధ్యక్షులు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ అల్లూరి కాంస్య విగ్రహానికి సుబ్బరాజు రూ 10 లక్షలు అందిస్తామని ప్రకటించడం హర్షించదగ్గ విషయమని, వచ్చే ఏడాది కాంస్య విగ్రహాన్ని ప్రారంభించుకుంటామని అన్నారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్య క్రమంలో గాదిరాజు సాయిరాజు, క్షత్రియ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# వారాహి రూపంలో శారదామాతకు అలంకరణ....



అక్షరవిజేత,భీమవరం :
వారాహి నవరాత్రులలో భాగంగా శుక్రవారం శారదామాత అమ్మవారిని వారాహి మాతగా అలంకరణ చేశారు. భీమవరం రెస్ట్ హౌస్ రోడ్ లోని శంకరమఠంలోని శారదామాత అమ్మవారికి ఆలయ అర్చకులు ఘంటసాల దీక్షిత్ శర్మ, ఆలయ ధర్మకర్తలు వబిలిశెట్టి భ్రమరాంబ దంపతులచే పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వారాహి మాతగా అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వారాహి నవరాత్రుల పూజలు చేస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు.

# ఒక తరాన్ని శాసించి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి వంగవీటి....

**-భీమవరంలో మోహన్ రంగ 78వ జయంతి వేడుకలు....**





అక్షరవిజేత,భీమవరం :
ఒక తరాన్ని శాసించి ఆద ర్శంగా నిలిచిన వ్యక్తి వంగవీటి అని రాధా రంగ మిత్ర మండలి జిల్లా గౌరవాధ్యక్షులు ఉండపల్లి రమేష్ నాయుడు, బిజెపి రాష్ట్ర నాయకులు అరేటి ప్రకాష్ అన్నారు. భీమవరం తహసిల్దార్ కార్యాలయ రోడ్డులోని వంగవీటి మోహన్ రంగ విగ్రహం వద్ద మోహన్ రంగ 78వ జయంతి కార్యక్రమాన్ని రాధా రంగ మిత్ర మండలి సభ్యులు సిడ్నీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా వంగవీటి మోహన్ రంగ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ కీయ పరంగా, సామాజిక పరంగా అందరి మనస్సులో శాశ్వతంగా నిలిచిన వ్యక్తి వంగవీటి మోహన్ రంగ అని రమేష్ నాయుడు, ప్రకాష్ అన్నారు. రాధా రంగ మిత్ర మండలి సభ్యులు అగ్గిశేట్టి సిడ్నీ, న్యాయవాది బొకూరి విజయరాజు, రాధా రంగ మిత్ర మండలి సభ్యులు అగ్గిశేట్టి సిడ్నీ, న్యాయవాది బొకూరి విజయరాజు, చల్లా రాము, రాధా రంగ అభిమానులు పాల్గొన్నారు.

# రంగా యూత్ ఆర్థిక సాయం

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా రంగా గీతా ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా బొలిశెట్టి రాజేష్, తోట రాజ పాల్గొన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న పులపర్తి సుబ్బారావుకు యూత్ ఆధ్వర్యంలో 13 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో అడబాల నారాయణమూర్తి, వర్తనపల్లి కాశి ,గుండుమోగులు సురేష్, పడాల శ్రీనివాసు, కట్టిరెడ్డి దుర్గాప్రసాద్ ,అంగిన దేవేంద్ర, భీమవరపు దిలీప్, వాసా బత్తుల పోసుబాబు, మానేపల్లి రఘురాం, కూచిపూడి రత్నాజీ, ఏపూరి సాయి, దాగరపు శీను, గట్టు గోపికృష్ణ, నీలపాల దినేష్, దూసనపూడి భాస్కర్ రావు, భోగి రెడ్డి రాము, మలపాక చిట్టి, కాళ్ల గోపికృష్ణ ,కటిక రెడ్డి లీల, పట్టెం రాంబాబు, నలగంచు రాంబాబు, నీలం సురేష్, సందక రమణ, కళ్యాణం వెంకట్, అల్లం బాల ,ఎర్ర వెంకటేశ్వరరావు, గుండుమోగుల అయ్యప్ప పాల్గొన్నారు.



# ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్కు కొత్త వాహనాన్ని అందించారు

అక్షర విజేత ద్వారకాతిరుమల
ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్కు మహీంద్రా వాహనాన్ని అందించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఏలూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో వాహనానికి పూజలు చేశారు తదనంతరం జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ కు వాహనాన్ని అందించిన ఎమ్మెల్యే మద్దిపాటి శాలువాకప్పి సత్కరించిన జిల్లా ఎస్పీ



# అల్లూరి స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలి....





**-భీమవరంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి మహోత్సవం...**

**-పాల్గొన్న ఎమ్మెల్యే అంజి బాబు, జిల్లా కలెక్టర్ చదల వాడ నాగరాణి, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, మండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు, జిల్లా ఎస్పీ అస్మి...**

అక్షరవిజేత,భీమవరం :

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిదాయక జీవితం అందరికి ఆదర్శమని, వారి త్యాగాలను తప్పక స్మరించుకో వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పలువురు వక్తలు అన్నారు. శుక్రవారం భీమవరం అల్లూరి స్మృతి వనంలోని 30 అడుగుల కాంస్య విగ్రహం వద్ద అల్లూరి సీతారామరాజు సాం స్మృతిక కేంద్రం వద్ద మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు 128వ జయంతి మహో త్సవాన్ని నిర్వహించారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, కాపు కార్పొరే షన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారా యుడు పాల్గొని అల్లూరికి నివాళిలర్పించారు.పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ విప్లవ జ్యోతి అల్లూరి పోరాటపటిమ ఎన్నటికీ మరువలేనిదని, పిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. వారి పోరాట పటిమతో బ్రిటిష్ వారిని గడగడలాడించారని, ధైర్య సాహసాలు, దేశభక్తితో వారి ప్రాణాలను తృణప్రాయంగా ఇచ్చారన్నారు.బ్రిటీష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి నిలిచిన అల్లూరి సీతారామ రాజు జీవితం ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవితం ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహో జ్వల శక్తి అన్నారు. వీరు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధులని, ఆయన త్యాగం భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోయిం దన్నారు. ధ్యానం, దైవభక్తి, ధైర్యసాహసాల సమ్మేళనమైన అల్లూరి జీవిత చరిత్ర యువతకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని, ఆయన ఆశయాలు, చూపిన మార్గం నేటి తరాలందరికీ మార్గదర్శ కంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.రాజ్యసభ పాకా సత్యనారాయణ మాట్లాడుతూ



స్వాతంత్రో ద్యమ సమయంలో జరిగిన అనేక పోరాటాలకు సంబంధించి స్మరించుకునే వారిలో అల్లూరి మొదటి వరుసలో ఉంటారన్నారు. భీమవరంలో ప్రధాని నరేంద్ర మోడీ విగ్రహావిష్కరణ ద్వారా ప్రపంచ స్థాయిలో ఆరోజు భారతదేశంలో మరొక గొప్ప నాయకుడుని పరిచయం చేసిన పరిస్థితిని కలిగిందన్నారు. అల్లూరి జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే అంజి




బాబుప్రారంభించారు.కాయక్రమంలో జిల్లా అధికారులు కూటమి నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వంగవీటి వ్యక్తి కాదు ఒక శక్తి -బొలిశెట్టి రాజేష్



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: దివంగత నేత వంగవీటి మోహన్ రంగా ఒక వ్యక్తి కాదని సామూహిక శక్తి అని జనసేన పార్టీ యువ నాయకులు బొలిశెట్టి రాజేష్ పేర్కొన్నారు. శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ, వంగవీటి సేవా సమితి, శ్రీకృష్ణదేవరాయ సేవా సమితి, కాపు సేవాసమితి, బిసి, ఎస్సీ, ఎస్టి, నాయకులు కూటమి నాయకులు కలిసి వంగవీటి మోహన్రంగా 78 వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని పోలీస్ ఐలాండ్, గొల్లగూడెం సెంటర్ లో ఉన్న రంగా విగ్రహాలకు నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ రంగా ఒక వ్యక్తి కాదు,ఒక శక్తి అని అన్నారు. అటువంటి వ్యక్తి పేరును మన జిల్లాకు ప్రతిపాదించే విధంగా పెద్దలు అడిగిన ప్రతిపాదనను రాష్ట్ర విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.అంతటి రంగా ఒక సామజిక వర్గానికి మాత్రమే చెందిన వ్యక్తి కాదని, బడుగు, బలహీన వర్గాలకు వెన్నంటి ఉండి, బడుగుల సమస్యలపై పోరాడిన వ్యక్తి రంగా అని తెలిపారు.రంగా అభిమానులు అన్నిపార్టీల్లో ఉన్నారన్నారు. తరాలు మారుతున్నాయి వంగవీటి మోహన్ రంగా చరిత్ర మాత్రం సజీవంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి, వర్తనపల్లి కాశి, అడబాల నారాయణమూర్తి , పాలూరి



వెంకటేశ్వరరావు, దాట్ల జగన్నాధం, టిడిపి పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు, గట్టు గోపి కృష్ణ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో...భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా జయంతిని నిర్వహించారు. బిజెపి నియోజవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి, బిజెపి పట్టణ అధ్యక్షుడు దువ్వ శ్రీను గొల్లగూడెం సెంటర్లో ఉన్న రంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మోహన్ రంగ....

**-108 మంది పేదవారికి దుప్పట్లు, భోజనాలు అందించిన ఎమ్మెల్యే అంజిబాబు....**







అక్షరవిజేత,భీమవరం :

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మోహన్ రంగ అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం తహసిల్దార్ కార్యాలయ రోడ్డులోని వంగవీటి మోహన్ రంగ విగ్రహం వద్ద వివంఆర్ కాపుమిత్ర యర్రంశెట్టి శివకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం మోహన్ రంగ 78వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మోహన్ రంగ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పేదవారికి దుప్పట్లు, భోజనాలు అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ అన్ని వర్గాల అభిమాన పాత్రుడిగా రంగ నిలిచారని, వారి త్యాగం మరువలేనిదని, వారి ఖ్యాతి చెదరదన్నారు. నిస్సహాయులకు, నిర్భగ్యులకు అండదండలుగా ఉంటూ వారికి నేనున్నానని నిలబడి పోరాటం చేసి అసువులు బాసిన వ్యక్తి మోహన్ రంగ అని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. తుది శ్వాస వరకు, పేదల పక్షాన నిలబడి ఆఖరి రక్తపు బొట్టు వరకు పేదల అభ్యున్నతే ధ్యేయంగా జీవించిన వ్యక్తి మోహన్ రంగ అని అన్నారు. అనంతరం 108 మంది పేదవారికి దుప్పట్లు, భోజనాలను అందించారు. కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.?

# వాడవాడలా వంగవీటి రంగా జన్మదిన వేడుకలు

అక్షరవిజేత,ద్వారకాతిరుమల :

బడుగు బలహీన వర్గాల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా ద్వారకాతిరుమల మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు స్థానికులతో కలిసి ద్వారకాతిరుమల అంబేద్కర్ సెంటర్లో ఉన్న వంగవీటి మోహన్రంగా విగ్రహానికి, పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఆయనకు నివాళులర్పించారు. అలాగే ద్వారకా తిరుమల వసంత నగర్ కాలనీ లోను రంగా విగ్రహానికి పూల మాలలు వేశారు జోహార్ వంగవీటి మోహన్రంగా అంటూ నినాదాలు చేశారు. అంతేకాకుండా ద్వారకాతిరుమల మండలం గున్నంపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వంగవీటి మోహన్రంగా విగ్రహం వద్ద కేక్ కట్ చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతేకాకుండా ఆ పక్కనే ఉన్న పాఠశాలలో పిల్లలకు చాక్లెట్లు కేకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ, పేద బడుగు బలహీన వర్గాల కోసం ప్రాణం త్యాగం చేసిన నాయకుడు వంగవీటి మోహన్రంగా అన్నారు. ఆయన ఆశయాలను నేటి యువత అమలు చేస్తూ ముందుకు సాగాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన



పార్టీ సీనియర్ నాయకులు తరగళ్ళ శ్రీనివాసరావు, అంబటి రాజేష్, కోపల్లి తులసి, సుధాకర్ రావు, నాగు, నక్క రాంబాబు, గున్నంపల్లి, పి కన్నాపురం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు చరణ్, పండు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ కూటమి ప్రభుత్వ ఫలాలు

అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : మర్రిపాడు మండలంలోని డిసిపల్లి గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన సుపరి పాలన తొలి అడుగు అనే కార్యక్రమాన్ని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మర్రిపాడు టిడిపి మండల అధ్యక్షుడు దేవరాల గంగాధర్, మరియు ఆత్మకూరు మార్కెట్ చైర్మన్ ఆరికట్ల జనార్దన్ నాయుడు సూచనల మేరకు డిసిపల్లి గ్రామంలో ఎంతో ఉత్సాహవంతంగా కొనసాగుతున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు, రానున్న అమలు చేయబోతున్న పథకాలు, చేపట్టబోతున్న పనులను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో టిడిపి ఉపాధ్యక్షుడు రెడ్డెం వంశీ రెడ్డి, టిడిపి నాయకులు తవ్వ రామ్మోహన్ రెడ్డి, కర్నాటి నారాయణరెడ్డి, నందీస్, రాచాల ఏడుకొండలు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సడ్డా రమేష్ రెడ్డి, జనసేన నాయకులు పసుపులేటి హజరత్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ద్వారకాతిరుమలలో భక్తుల విశ్వాసం పై దాడి

# ఆలయంలో నిలువు దోపిడీ

అక్షర విజేత ద్వారకాతిరుమల

ఏలూరు జిల్లాలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం కి నిత్యం వేలాది భక్తులు దర్శనార్థం వస్తున్నారు స్వామివారిని భక్తిశ్రద్ధలతో మొక్కుకుంట కొండపై పెళ్లిళ్లు జరిపించుకోవడం అనేక కుటుంబాలు సెంటిమెంటుగా మారింది అయితే ఇటీవల ఆలయ పరిధిలోని సి ఆర్ ఓ ఆఫీస్ వద్ద భారీ స్థాయిలో అవినీతి అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి ముందుగానే మండపాలు బుక్ చేసుకున్న భక్తులను పక్కనపెట్టి భారీ మొత్తం చెల్లించే వారికి కేటాయింపు జరుగుతుంది ఇది పూర్తిగా అన్యాయమైంది భక్తులకి పారదర్శకంగా సేవలు అందించాల్సిన దేవస్థానం కొందరి వ్యక్తిగత లాభాలు కోసం నడుస్తుంది అన్న అనుమానాలు పెరుగుతున్నాయి ఈ దోపిడీపై ప్రశ్నిస్తే సిబ్బంది సమాధానం ఇవ్వడం లేదు పై అధికారులకు దేవస్థానం ఈవోకు ఫిర్యాదు చేసిన స్పందన కనపడటం లేదు ఇది కేవలం నిర్వహణ లోపం మాత్రమే కాదు భక్తులు విశ్వాసంపై జరిగిన దాడి

మండపాలు బుకింగ్ వ్యవస్థ పూర్తిగా పారదర్శకంగా ఉండాలి

ముందుగా బుక్ చేసుకున్న భక్తులకు న్యాయం జరగాలి

అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలను తీసుకోవాలి

భక్తుల ఫిర్యాదులకి తక్షణ స్పందన ఇచ్చే కమిటీ ఏర్పాటు చేయాలి

భక్తుల శ్రద్ధను ఆసరాగా చేసుకుని జరిగే అక్రమాలపై విచారణ జరిపి దోషులను శిక్షించాలని అధికారులపై నమ్మకం ఉంచుతున్న లేకపోతే భక్తులే స్వరాన్ని మారుస్తారు ఇట్లు భక్తులు



# ఉండవల్లిలో ఘనంగా వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలు

## -వంగవీటి మోహన్ రంగా గారి 78వ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన చిల్లపల్లి







అక్షర విజేత తాడేపల్లి:
మంగళగిరి నియోజకవర్గంలో స్వర్గీయ వంగవీటి మోహన రంగా గారి 78వ జయంతిని పురస్కరించుకొని తాడేపల్లి మండలం, ఉండవల్లి-1 గ్రామ సచివాలయం ఎదురుగా ఉన్న వంగవీటి మోహన రంగా గారి విగ్రహాన్ని మరలా రంగులు వేసి.. కొత్త రైలింగ్ మరియు మెట్లు.. జనసేన నాయకులు జొన్న రాజేష్, జనసేన పార్టీ రాష్ట్ర ఐటీ విభాగం కోఆర్డినేటర్ చవ్వాకుల కోటేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.స్వర్గీయ వంగవీటి మోహన రంగా గారి విగ్రహమును ఏర్పాటుచేసిన రైలింగును %ూ్రామీ×ణజ% చైర్మన్ %ఉ% జనసేన మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు గారు ప్రారంభించి, అనంతరం రంగా గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, ఆయన ఆశయాలను సాకారం చేసేందుకు, పేదరిక నిర్మూలనను లక్ష్యంగా పెట్టుకొని కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే దిశగా మేము కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఆయనకు హృదయపూర్వక నివాళులు అర్పిస్తూ పేదల అభ్యున్నతే లక్ష్యంగా జీవించి, సామాజిక న్యాయం కోసం అహర్నిశలూ పోరాడిన మహానాయకుడు రంగా గారు స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని గడిపారు. ఆ మహనీయునికి ఘనమైన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, %మీవీజ% అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతిరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు, మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, మంగళగిరి శివాలయం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ %ఉ మీవీజ% కార్యదర్శి తిరుమలశెట్టి మురళీకృష్ణ, తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి శ్రీధర్, తాడేపల్లి మండల కార్యదర్శులు చాముండేశ్వరి దేవి, ఇండ్ల జగదీష్, ఉండవల్లి గ్రామ అధ్యక్షులు రాజా రమేష్, జనసేన పార్టీ నాయకులు చిట్టెం అవినాష్, తిరుమల శెట్టి కొండలరావు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల గుండె చప్పుడు వంగవీటి!

## -జనసేన పార్టీ నాయకులు చిట్టెం అవినాష్. ఘనంగా రంగా జయంతి చిల్లపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కార్యక్రమం





అక్షర విజేత మంగళగిరి:
మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ వంగవీటి మోహనరంగా పేద ప్రజల గుండెచప్పుడు అని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు చిట్టెం అవినాష్ అన్నారు. వివిం రంగా 78వ జయంతిని పురస్కరించుకొని మంగళగిరిలోని నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట గల రంగా విగ్రహానికి శుక్రవారం జనసేన పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నిర్వహించిన జయంతి కార్యక్రమంలో చిట్టెం అవినాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల హృదయాల్లో రంగా చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేయటం వల్లనే నేటికీ ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొంటూ రంగా సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దినేష్, సుభాని, దుర్గారావు, గోపి, నాగుల్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి ఆశయాలను సాధిస్తాం



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఉద్యమ నేత అల్లూరు సత్యనారాయణ,మన్యం విప్లవ వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు ల ఆశయ సాధనకు పోరాటాలు కొనసాగాల్సి ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి క(రి నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అల్లూరు సత్యనారాయణ 11 వ వర్ధంతి, మన్యం విప్లవ వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, అల్లూరి సీతారామరాజు 128 వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనములో నిర్వహించిన సభకు జవ్వాది శ్రీను అధ్యక్షత వహించారు . ముందుగా అల్లూరు సత్యనారాయణ చిత్ర పటానికి సిఐటియు జిల్లా కార్యదర్శి క(రి నాగేశ్వరరావు, అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు పతివాడ నాగేంద్రబాబు పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. సాధిస్తాం సాధిస్తాం అమరవీరుల ఆశయాలను, జిందాబాద్ సిపిఎం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సభ ను ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి క(రి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో అల్లూరు ఒకరు అని, ఆయన మరణించి 11 సంవత్సరాలు గడిచిన ఆయన చేసిన కృషి సజీవంగా ఉందని ఆయన అన్నారు. దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య, జిల్లా కమ్యూనిస్టు నిర్మాత ఉద్దరాజు రామం, స్ఫూర్తితో ఆర్. సత్యనారాయణ రాజు (ఆర్ఎస్) అనే వెంకటేశ్వరరావు, ధిగుపాటి సాల్మన్ రాజు, అన్నే అనసూయ, గాదిరాజు శ్రీరామరాజు,భోగవల్లి రాజారావు తదితర నాయకులతో కలసి జిల్లా సిపిఎం నిర్మాణంలో ఎంతో ముఖ్యపాత్ర నిర్వహించారని ఆయన తెలిపారు. అల్లూరు సత్యనారాయణ 1927 ఆగస్టు 1 వ తేదీన తూర్పుగోదావరి జిల్లా సఖినేటిపల్లి లో జన్మించారన్నారు. పట్టణం లో రైల్వే గూడ్స్ షెడ్, ఉల్లిపాయలు మార్కెట్, అపరాల మార్కెట్ లలో వచ్చిన సమ్మె లు, పోరాటాలలో క్రియాశీలకంగా వ్యవహరించి కార్మికులకు అండగా నిలిచారని అన్నారు. కార్మిక వర్గ సమస్యలపై కమ్యూనిస్టు నాయకునిగా, సిఐటియు నాయకునిగా అనేక పోరాటాలు చేసి వారి సమస్యల పరిష్కారానికి అల్లూరు సత్యనారాయణ కృషి చేశారని చెప్పారు. నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవితం యువతకు ఆదర్శనీయమని, ఆయన అడుగు జాడల్లో నడిచి అల్లూరి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అసమానతలు లేని సమాజమే లక్ష్యంగా అల్లూరి, భగత్ సింగ్ లు తమ జీవితాలను అర్పించారన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్య, ప్రజా వ్యతిరేక విధానాలపై వారి స్ఫూర్తితో యువత పోరాడాలని పిలుపునిచ్చారు. కుల,మత విభేదాలు,ఆర్థిక, అసమానతలు, దోపిడీ లేని సమాజం కోసం పోరాడటమే అల్లూరి కి మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటమే మార్గమన్నారు. అల్లూరి స్ఫూర్తితో సమాజంలో జరుగుతున్న దోపిడీ,అన్యాయాలపై ప్రశ్నించాలని కోరారు. అల్లూరు సత్యనారాయణ వర్ధంతి,అల్లూరి సీతారామరాజు జయంతి సభలను రైల్వే గూడ్స్ షెడ్, ఉల్లిపాయలు,అపరాలు,పండ్లు,కూరగాయలు,చింతపండు,యార్డు, ఎరువులు,ట్రాన్సుపోర్టుల యూనియన్ ఆఫీసుల్లో నిర్వహించారు. సభలకు సత్తి కోదండ రామిరెడ్డి, చిటికిన రాము,శిద్దిరెడ్డి శేషుబాబు, నరమాల కృష్ణ,దేశంశెట్టి సతీష్,యాసరపు ఎర్రి నాయుడు, పులిమంతుల రమణ, కుంచంగి నానాజీ,ఏపూరి శ్రీను, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య



అక్షర విజేత మంత్రాలయం కర్నూలు జిల్లా
నందవరం మండలం హాలహర్వి టోల్ ప్లాజా సమీపంలో ఎమ్మిగనూరు నుంచి హాలహర్వి వైపు వస్తున్న ద్విచక్ర వాహనం, సూగూరు నుంచి ఎమ్మిగనూరు వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ధర్మపురం బస్టాండ్ వద్ద ఢీకొని, ఇద్దరి యువకులకు గాయాలయ్యాయి. ఎమ్మిగనూరు నుంచి మంత్రాలయం వైపు ఇన్నోవా వాహనం లో వస్తున్న మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య కళ్లెదుటే ప్రమాదం జరగడంతో వెంటనే తాను ప్రయాణించే వాహనం ను పక్కకు నిలిపి గాయపడిన వారికి స్థానికుల సహకారంతో మంచి నీళ్లు ఇచ్చి, ఓదార్చి వారికి ధైర్యం చెప్పి జాతీయ రహదారి అంబులెన్స్ లో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు.

# రంగాను స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించాలి.

## -జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు తిరుమల శెట్టి కొండలరావు.

## -ఘనంగా వివిం రంగా జయంతి



అక్షర విజేత మంగళగిరి:
రంగాను స్ఫూర్తిగా తీసుకుని యువత సేవా కార్యక్రమాల్లో రాణించాలని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు తిరుమల శెట్టి కొండలరావు సూచించారు. మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ వంగవీటి మోహనరంగా 78వ జయంతిని పురస్కరించుకొని, పలు ప్రాంతాల్లో ఉన్న రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దుగ్గిరాల మండలం ఈమని గ్రామం, తాడేపల్లి పరిధి ఉండవల్లి, మంగళగిరి నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఉన్న రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆటోనగర్ లోని కార్యాలయంలో రంగా చిత్రపటాన్ని ఏర్పాటు చేసి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తిరుమల శెట్టి కొండలరావు మాట్లాడుతూ, రంగా కు పార్టీలకతీతంగా, కులాలకతీతంగా, అశేష సంఖ్యలో అభిమానులు ఉన్నారని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన బాటలో జనసేన పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పయనిస్తున్నారని తెలిపారు. యువత రంగాను ఆదర్శంగా తీసుకుని పోరాటపటిమను కనబరచాలని పిలుపునిచ్చారు. వంగవీటి మోహనరంగా అభిమానులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెచ్ఐవిపై అవగాహన ఉండాలి

## -డిఎల్ఎటిఓ డాక్టర్ కోసూరి రవికుమార్

అక్షర విజేత, పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రతి ఒక్కరికి హెచ్ఐవి, టీబీ, లెప్రసి పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా లెప్రసి ఎయిడ్స్, టిబి, అధికారి డాక్టర్ కోసూరి రవికుమార్ అన్నారు. తాడేపల్లిగూడెం పాత ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లాలోని ఐసిటిసి, ఏ ఆర్ టి, డి ఎస్ ఆర్ సి, ఎన్జీవో సిబ్బందితో ఆయన శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి పరీక్షలు క్షేత్రస్థాయిలో రిస్క్ ఉన్న ప్రాంతాల్లో నిర్వహించి హెచ్ఐవి స్థితి అందరూ తెలుసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గర్భిణీకి తప్పనిసరిగా హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించాలని, హెచ్ఐవి తో ఉన్నా గర్భిణీ ఇఆర్టి మందుల ద్వారా హెచ్ఐవి లేని బిడ్డకు జన్మ ఇవ్వచ్చని చెప్పారు. ఎన్జీవోలు అందరూ గ్రామాల్లో హెచ్ వై పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలనీ హెచ్ఐవి, టిబి ఉన్నవారికి పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 8వ తేదీన నిర్వహించే ఆశడేలో పిహెచ్ సి సిబ్బందితో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు హెచ్ఐవి తో బాధపడుతున్న పేద వారికి పౌష్టికాహారం అందించేందుకు దాతలను గుర్తించాలని సూచించారు

## సీఎం సహాయానిది కింద 2,87,409 రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందచేసిన

# మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి.

### సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిది.

### సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణ రెడ్డి



అక్షర విజేత మంత్రాలయం
మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ కార్యాలయంలో ఈరోజు మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి. వారి సోదరులు యువనాయకులు ఎన్.రామకృష్ణ రెడ్డి. మరియు యువనేత ఎన్.రాకేష్ రెడ్డి. సీఎం సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో మంత్రాలయం టౌన్ ప్రదీప్ కు 41,250 రుపాయలు,చెట్నీహళ్లి గ్రామం వడ్ల నరసింహులు కు :-41,556 రూపాయలు, చిలకలడోన గ్రామం దాసరి వరలక్ష్మి కి 20,000 రూపాయలు చిలకలడోన గ్రామం . ఎస్సీ కాలని లొ .గోండుపోగుల ప్రకాష్ కు 75,000 రూపాయలను,అలాగే కౌతాళం మండలం లోని కౌతాళం చాకలి నాగవేణికి 40,503 రూపాయలు, యం. వినోద్ కు 32,900 రూపాయలు, హల్వి గ్రామం లలితకు 36200 రూపాలయల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సతీష్ నాయుడు సురేష్ నాయుడు,టిప్పు సుల్తాన్, చావిడి వెంకటేష్, వరదరాజులు,శివ మరియు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

